రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 98. అదే అదే సాయినాథ అభయహస్తము

ప॥ అదే అదే సాయినాథ అభయహస్తము

పదేపదే కాపాడును సకలవిశ్వము ॥అదే॥

చ॥1 బాలభాస్కర భవ్యతేజోమూర్తి

షిరిడిలో ప్రభవించిన పుణ్యాదీప్తి

బాబా కరుణ కలిదోషహారిణి

ధర్మాధారం సాయి అవతారం

మన సాయి అవతారం ॥అదే॥

చ॥2 జ్ఞాన నేత్ర సంభూత సత్యస్వరూపం

సృష్టిస్థితిలయ కారణ శ్రేయోకిరణం

శాంతియుత కర్మయోగ రక్షాకవచం

ప్రేమస్వరూపం సాయి అవతారం

మన సాయి అవతారం ॥అదే॥